# ప్రభుత్వ ఆంక్షలు ప్రతిఒక్కరూ పాటించాలి

- న్యూ ఇయర్ వేడుకలను ఇంటివద్దనే జరుపుకోవాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- నిబంధనలు పాటించనివారిపై కేసులు నమోదు చేస్తాం
- గద్వాల ఎస్పీ రంజన్ రతన్ కుమార్



ఎస్పీ రంజన్ రతన్ కుమార్



సిబ్బందికి ఆంక్షలను వివరిస్తున్న ఎస్పీ రంజన్ రతన్ కుమార్

మానవపాడు, డిసెంబర్30 (ప్రభ న్యూస్) : కరోనా కొత్త వేరియంట్ ఓమిక్రాన్‌ను నియంత్రించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను ప్రతిఒక్కరూ పాటించాలని గద్వాల ఎస్పీ రంజన్ రతన్ కుమార్ అన్నారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా డిసెంబర్ 31రాత్రి నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశంలో జరుపుకోవడం నిషేధం అన్నారు. 31న రాత్రి 10.00 గంటల నుండి 1వ తేదీ ఉదయం 05.00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో, రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ జె. రంజన్ రతన్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి జిల్లా కేంద్రంలో పై ఓవర్‌ను మూసివేయడం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో, ఇతర పట్టణాలలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ పలుసూచనలు చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం త్రాగడం నిషేధమని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని అన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయడంతోపాటు మైనర్ యువకులు వాహనాలు నడిపితే అట్టి వాహనాలను సీజ్ చేసి వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రాత్రి10.00గంటల నుండి ప్రజలను భయాందోళనకు గురయ్యేవిధంగా క్రాకర్స్ కాల్చడం, గుంపుగా రోడ్ల మీదకు రావడం, ర్యాలీ చేయడం, సౌండ్ సిస్టంను అత్యధిక మోతాదులో వినియోగించడం, డీజే వినియోగించడం నిషేధమని తెలిపారు. అలాగే బైక్ సైలెన్సర్ తీసివేసి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలను నడ ప ుటు, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి వారిపై ఎం.వీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధృవ పత్రాలులేని వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా అపరిచిత, అనుమానిత వ్యక్తులు కనబడితే విచారించి అదుపులోకి తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇంటి వద్దనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒమిక్రాన్ కొత్త వేరియం ట్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఎవరుకూడా గుంపులు గుంపులుగా తిరగరాదని, ర్యాలీలు నిషేధమని తెలిపారు. ప్రతి ఒక్కరు భౌతిక దూరం పాటిస్తూ మాస్కులు ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ పేర్కొన్నారు.